VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సంచిక 263

సంపుటి 24 | విజయవాడ 31—12—74 మంగళవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

వెలువడింది
చంద్రం వ్యాసావళి
వెల : 3-00
శ్రీ శే॥ మద్దుకూరి చంద్రశేఖరరావుగారి రచనలనుండి ఎన్నికచేసిన వ్యాస సంకలనం
ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2

ఇవీలోకం

"మనవ మేష్టారుగారు క్రికెట్ కామెంటరీలు ఎన్నిరోజులవరకు వింటారో ?"

వాణిజ్య బ్యాంకుల లాభాలు పెరుగుదల

బొంబాయి, డిసెంబరు 30

డిసెంబర్‌తో ముగుస్తున్న 1973 సంవత్సరంలో 73 షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకుల మొత్తం లాభాలు 4.5 శాతం (రు. 70 లక్షలు) పెరిగాయి.

1972 లో బ్యాంకుల లాభాలు రు. 0.9 శాతం (రు. 16 లక్షలు) తగ్గగా ప్రస్తుత సంవత్సరంలో పెరిగాయని అధ్యయన బృందం వర్తమానంలో పేర్కొనింది. వర్తమాన వివరాలను రిజర్వ్ బ్యాంకు వేరు ప్రకటించింది.

ప్రస్తుతం అదాయాలు 1972 లో రు. 1,[illegible] కోట్లు వుండగా, యిప్పుడు రు. [illegible] కోట్లకు పెరగటమే లాభాలకు కారణమని అధ్యయన బృందం తెలిపింది.

అప్పు, డిస్కౌంట్‌లవల్ల వచ్చిన ఆదాయం (రు. 161.84 కోట్లు) వలనే ప్రస్తుతం లాభాలు పెరిగాయి, రుణాలకై [illegible] వడ్డీ రేట్లు పెంచటమే కాకుండా యింకుకోహదం చేసింది.

[illegible] మొత్తం వ్యయంహద గణనీయంగా పెరిగింది. నిర్మాణ వ్యయం 15.6 శాతం నుండి 22.5 శాతానికి పెరిగింది. ప్రధానంగా జాతీయ బ్యాంకులు దాదాపు పూర్తి గతపు స్థానంలో నాయి. గత సంవత్సరం లాభాలు రు. 91 లక్షలు తగ్గగా యీ సంవత్సరం రు. 10 లక్షలే తగ్గాయి.

ప్రభుత్వ రంగపు నిల్వల లాభాలు పెరుగుదల

ఆంధ్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 61 [illegible] లాభాలు పన్నులు చేయక ముందు రు. 10 కోట్లు నుండి రు. 61 [illegible] పెరిగాయి.

పన్నులు రు. 19 కోట్లు పెరిగినప్పటికి. రు. 2 కోట్లు లాభాలు సంచితపటికి యీ రంగపుల్లో పెరగ నష్టం రు. 43 కోట్లు నుండి రు. 13 కోట్లకు తగ్గింది

సీలేరు విద్యుత్ కేంద్రం మూసివేత

మాచ్‌ఖండ్ నుండి నీరువదలని కారణంగా

హైదరాబాద్, డిసెంబరు 30

ఒరిస్సాలోని మాచ్‌ఖండ్ నదినుండి ఆంధ్రప్రదేశ్‌లోని సీలేరు రిజర్వాయర్‌కు నీరు వదలని కారణంగా సీలేరు విద్యుత్ కేంద్రాన్ని గత వారంరోజులుగా మూసివేశారు. నీరు విడుదలచేయకుండా ఏకపక్షంగా తర్వ తీసుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వానికి విషయం తెలియచేసింది.

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ జి. రాజారామ్ నేడిక్కడ పత్రికా విలేకరులకు పై విషయాన్ని తెలియజెస్తూ ఈ నెల మొదటివారంనుండి ఒరిస్సా ప్రభుత్వం నీటిని విడిచిపేసిందని అన్నారు. అయితే మిగిలివున్న నీటితో గత వారందాకా విద్యుత్ కేంద్రం పనిచేసిందని అన్నారు. విలువైన కాలాన్ని వాగుచేయుటమే ఇందుకు కారణమని ఒరిస్సా ప్రభుత్వం తెలిపిందని అన్నారు, మరమ్మత్తు కార్యక్రమాలు యింకా ఒక నెలరోజులుకొనసాగవచ్చునని అన్నటివరకు ఎగువపక్షేలేదువద్ద గల విద్యుత్ కేంద్రాన్ని మూసివేయవలసి వుంటుందని చెప్పారు.

రాష్ట్రప్రభుత్వం విడుదల తెలిసినతరువాత, ఒరిస్సా విద్యుత్ శాఖ మంత్రి ఈ సమస్యను పూర్తి నిమిత్తం విలిమెంట్ పాత్రకు వద్ద పుష్కలంగా అయ్యే విద్యుత్‌లో 110 మెగావాట్లు ఆంధ్రప్రదేశ్‌కు సరఫరా చేయగలమని హామీ యిచ్చారని అన్నారు, విలిమెలనుండి విద్యుత్ సరఫరాకు అయ్యే వ్యయాన్ని అంతనా చేయుటానికి రాష్ట్ర అధికారు ఒరిస్సాకు వెళ్ళగలరని ఆయన చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు రు. 20 కోట్ల మంజూరుకు విజ్ఞప్తి

శ్రీశైలం, ప్రాజెక్టుపై 1975-76 లో ఇచ్చుటకే నిమిత్తం రు. 20 కోట్లు కేటాయించాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని అన్నారు. ఈ మొత్తం కేటాయించినట్లయితే మొదటి యూనిట్ 1977 జూన్ నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందన్నారు. ప్రాజెక్టు వ్యయం పునర్ వ్యవస్థీకరించబడిన అంచనాల ప్రకారం రు. 48 కోట్ల నుండి రు. 127 కోట్లకు పెరిగిందని అన్నారు. 1979 నాటికి పూర్తి చేయవలసి వుందని చెప్పారు.

ప్రస్తుత సంవత్సరానికి కేటాయించిన రు. 11 కోట్లలో ఇప్పటికి 7 కోట్లు ఖర్చు చేశామన్నారు. సంవత్సరాంతానికి మిగిలా నాలుగుకోట్లు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టుపై ఇంతవరకు రు. 53 కోట్లు ఖర్చు అయిం

జౌళి మిల్లుల లాభాల రెట్టింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 30

గత రెండు సంవత్సరాలలో జౌళి మిల్లుల లాభాలు రెట్టింపయ్యాయి.

జౌళి కమిషనర్ బిడ్డల మిల్లుల లాభాలపై నిర్వహించిన అధ్యయనంలో యీ విషయం వెల్లడయింది. 1972-73 సంవత్సరంలో అరుగు, వడ్డీ, పన్నులు, అభివృద్ధి రిబేట్ తీసివేసిన తర్వాత లాభాలు రు 31.34 కోట్ల మేరకు వున్నాయి 1973-74 లో అవి రు. 63.35 కోట్లకు పెరిగింది.

1971-72 లో యీ లాభాలు రు. 11.04 కోట్లు మాత్రమే. 1971-72, 1972-73 సంవత్సరాలలో 249 మిల్లులను అధ్యయనం చేయగా 1973-74 లో 223 మిల్లులు లాభాలని పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.

ఈ రెండు సంవత్సరాలలో మిల్లుల నికర లాభాల కారణం కూడా రెట్టింపయింది. 1972-73 లో లాభాలు 2.18 శాతమే వుండగా అది 1973-74 లో 4.27 శాతానికి పెరిగింది. 1971-72 లో 0.86 శాతమే యీ లాభం వున్నది.

(ఐ. పి. ఎ)

విశాఖ పోర్టర్ హార్బర్ నిర్మాణంతో రు. 10 కోట్లు ఆదా

విశాఖపట్టణం, డిసెంబరు 30

నౌకల రాకపోకలకు, నౌకలను అట్టే వుంచినందుకు అయ్యే ఖర్చులు రు 9.9 కోట్లు కొద్ది సంవత్సరాలలో రు. 20 కోట్లకు పెరగనున్నవనీ, ఆ ఖర్చులు ప్రస్తుతం నిర్మాణంలో వున్న పోర్టర్ హార్బర్ ప్రాజెక్టు ద్వారా మిగులుతాయనీ అంచనా వేయబడింది.

ప్రస్తుతం నిర్మాణంలో వున్న పోర్టర్ హార్బర్‌లో నౌకలలో ఇసుక ఖనిజం ఎగుమతి చెయ్యడానికి, నౌకలను వుంచినందుకు, అక్కడ దీనుండే నౌకల రాకపోకలకు ఎక్కువ చెయ్యడంవల్ల, అయే ఖర్చులో పై మొత్తాలు మిగులుతాయని విశాఖ పోర్టు ట్రస్టు చైర్మన్ శ్రీ టి. కె. రావు, పోర్టు ప్రణాళిక, పరిశోధన అధికారి డాక్టర్ యల్. బి. సింగ్ సంయుక్తంగా విడుదల చేసిన పత్రంలో తెలిపారు. నౌకలను ఇన్నర్ హార్బర్‌లోకి తీసుకువెళ్ళి అదే పరిమాణంలో ఇసుక ఖనిజాని ఎగుమతి చెయ్యడంవల్ల పైన తెలిపిన ఖర్చులు అదనంగా అవుతాయని వారు ఆ పత్రంలో వివరించారు.

పోర్టర్ హార్బర్‌లో 1977-78 సంవత్సరం వరకు సంవత్సరానికి 80 లక్షల ఉన్నులు, తర్వాత 120 లక్షల ఉన్నులు ఎగుమతి చెయ్యడానికి అవకాశం కలుగుతుందని వారు అంచనా వేశారు.

సుమారు రు 72 కోట్ల వ్యయంతో నిర్మింపబడుతున్న పోర్టర్ హార్బర్ పని 1979 సంవత్సరం మధ్యకి పూర్తికాగలదని భావింపబడుతోంది. ఈ హార్బర్‌లో గంటకు 8 వేల ఉన్నుల వరకు నౌకలలోకి ఎగుమతి చేయబడుతుంది. సంవత్సరానికి 10 లక్షల ఉన్నుల వరకు నౌకలలో లోడింగ్ చెయ్యబడుతుంది. అదనంగా రు. 6.6 కోట్లు ఖర్చుపెడితే, ఎగుమతి 120 లక్షల ఉన్నులకు పెరుగుతుంది. అదనంగా కొద్దిపాటి పెట్టుబడులతో నూనె, ఎరువులవంటి సరుకులఎగుమతికి సౌకర్యాలు కలగచేయవచ్చునని కూడా వారు తెలియజేశారు.

భారత - సోవియట్‌ల మధ్య రు. 700 కోట్ల వాణిజ్యం

1975 వార్షిక వాణిజ్య ఒప్పందంపై గ్రిషిన్ తో వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 30

భారత-సోవియట్ యూనియన్ల మధ్య 1975 వ సంవత్సరంలో గతంలో ఎన్నడూ జరగనంతగా రు. 700 కోట్లకు మించి వాణిజ్యం జరుగుతుంది

1974 వ సంవత్సరంలో ఉభయ దేశాల మధ్య జరిగిన వాణిజ్యంతోపోలిస్తే, 1975లో 10శాతం పెరుగుదల వుంటుందని సోవియట్ యూనియన్ విదేశీ వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రి బి. టి. గ్రిషిన్ తెలియజేశారు.

భారత దేశానికి 1975 సంవత్సరంలో 12 లక్షల ఉన్నుల కిరోసిన్‌నూనె, డీజిల్‌నూనె, 3.35 వేల ఉన్నుల ఎరువులు కొలిపారుగా 10 వేల ఉన్నుల నత్తి సరఫరా చెయ్యబడతాయనీ చెప్పారు

ఇదే సంవత్సరంలో సోవియట్ యూనియన్ భారతదేశంనుండి తేయాకు, మసాలా దినుసులు, జూట్ ఉత్పత్తులు, పాదరక్షలు, గారేజ్ పరికరాలు, మోటారు స్పేరుపార్టులు, లినోలియం, బిట్టలు వగైరా ఖరీదు చేస్తుందని తెలిపారు.

భారత - సోవియట్ యూనియన్ సంబంధాల చరిత్రలో 1975 వ సంవత్సరం ఒక ప్రధానమైన మైలురాయి వంటిదని, ప్రస్తుతం భారత రాజధానిలో వర్యటిస్తున్న సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు గ్రిషిన్ తెలియజేశారు. 1975 వ సంవత్సరం భారత - సోవియట్ వాణిజ్య ఒప్పందానికి తుదిరూపం యిచ్చేందుకై సోవియట్ ప్రతినిధివర్గం యిక్కడకు వచ్చింది. భారత - సోవియట్ ఆర్థిక సహకారం ప్రారంభమైన యీ సంవత్సరానికి 20 సంవత్సరాలు పూర్తయ్యాయి.

19.5 ఫిబ్రవరిలో బిలాయ్ ఉక్కు-ఫ్యాక్టరీ నిర్మాణ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భారతదేశంలో సోవియట్ సహకారంతో 80 పారిశ్రామిక సంస్థలు యిప్పటికి నిర్మాణం అయాయి. కొన్ని యింకా నిర్మాణంలో వున్నాయి.

ఉభయ దేశాల మధ్య 1953లో వాణిజ్యం రు. 1.3 కోట్లు మాత్రమేకాగా, 1974 లో రు. 600 కోట్ల వాణిజ్యం జరిగింది. 1975లో రు. 700 కోట్లకు మించి వాణిజ్యం జరగనుంది.

1975 వ సంవత్సరంలో ఉభయ దేశాల మధ్య జరిగిన దీర్ఘకాల వాణిజ్య ఒప్పందం ముగుస్తుంది. తిరిగి 1976 నుండి 1980 వ సంవత్సరం వరకు వాణిజ్య ఒప్పందంపై వచ్చే సంవత్సరం సంతకాలు జరుగుతాయి. ఉభయ దేశాల మధ్య కొత్త దీర్ఘకాల ఒప్పందంపై మర్యాదం ప్రాథమికంగా ఒకరి అభిప్రాయాలు మరొకరు ఉభయ దేశాల ప్రతినిధులు తెలుసుకోడం జరిగింది.

1973 నవంబరులో సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి యల్. ఐ. బ్రెజ్నేవ్ భారత పర్యటన సందర్భంగా సంతకాలు చేసిన భారత-సోవియట్ సంయుక్త ప్రకటనను గుర్తుచేసి, 1980వ సంవత్సరం నాటికి ఉభయ దేశాలమధ్య వాణిజ్యం 1½ రెట్లు మాత్రమే కాకుండా, రెండురెట్లకు పెరుగుతుందనీ, కొత్త దీర్ఘకాల ఒప్పందంలో ఆక్ష్య సాధనకు తమవైపునుండి సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేస్తామని గ్రిషిన్ చెప్పారు.

1976-80 ఒప్పందంపై సంతకాలు చెయ్యడానికి కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ డి. పి దలోపాధ్యాయను ఆహ్వానించారు.

1975వ సంవత్సరంలోకూడా రూపాయి మారకంపై ఉభయదేశాల మధ్య వాణిజ్యం జరుగుతుందని ఆయన చెప్పారు

అయన్‌కీలనల్ కాన్ఫరెన్సులోమాట్లాడుతూ సహకారానికి సంబంధించిన ఒప్పందాన్ని ప్రపంచ బ్యాంకులూ పూర్తిచేసుకొనే నిమిత్తం వాషింగ్టన్ వెళ్ళిన ఇండియన్లు జనవరి 3 న రానున్నారని చెప్పారు.

మాస్కోకు శ్రీ ధార్

జనవరి 12 వ తేదీన

న్యూఢిల్లీ, డిసెంబరు 30

సోవియట్‌లో భారత రాయబారిగా ఎదుర్కొన్న బాధ్యతలను స్వీకరించేందుకు శ్రీ డి. పి ధార్ జనవరి 12 వ తేదీన మాస్కో వెళుతున్నారు.

సోవియట్‌లో భారత రాయబారిగా శ్రీ ధార్ వుండటం యిది రెండవ పర్యాయం మాయిన్నుటికి పరిస్థితులలో కొంత మార్పు వున్నది. శ్రీ ధార్ రాయబారిగా వున్నప్పటికి ఆయనకు కేబినెట్ మంత్రి హోదాను కల్పించడం జరుగుతుంది. ఉమ్మడి పనిచేయడానికి కామెరాన్ దేశాలతో భారత్ వాణిజ్యసంబంధాలను శ్రీ ధార్ సమన్వయం చేసే బాధ్యతను స్వీకరిస్తారు.

శ్రీ డి. పి ధార్ స్థానంలో ప్రణాళికాసంఘం నాయకత్వ బాధ్యతను ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ మాజీ కార్యదర్శి శ్రీ హక్సర్ నిర్వహిస్తారు.

శ్రీ హక్సర్‌కు కూడా క్యాబినెట్ మంత్రి హోదా వున్నప్పటికి ఆయన కేంద్ర ప్రభుత్వ మంత్రిగా వుండకు అందువల్ల ప్రణాళికా శాఖ వేట మంత్రి శ్రీ ఎ. సి. జక్లా హ్యాండ్ మెంట్‌లో ప్రణాళికా వ్యవహారాలన్నింటిని చూస్తాడు.

శ్రీ హక్సర్ ప్రణాళిక సంఘం బాధ్యతలను చూడటమేగాక పాంకేతిక, విజ్ఞాన శాస్త్రాంగాలు కూడాచూడవలసి రావచ్చును

ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఆర్థిక వ్యవహారాలను ప్రణాళిక సంఘంలో కలపాలనే ప్రతిపాదన కూడా వున్నది ఈ విధంగా చేస్తే వచ్చే మార్పులేమైనా వుంటాయో యనేది చూడవలసి వుంటుంది

(ఐ పి. ఎ)

శ్రీనగర్‌లో భూ ప్రకంపనలు

శ్రీనగర్, డిసెంబరు 30

గత మూడు రోజులలో రెండవసారి శ్రీనగర్‌లో నేడు భూమి కంపించింది.

ఉదయం 10.20 గంటలకు జరిగిన యీ భూ ప్రకంపనవల్ల నష్టమేమైనా జరిగిందో లేదో వివరాలు తెలియలేదు

జమ్మూ-కాశ్మీరులోని అనేక ప్రాంతాలలో శనివారం రెండు నిముషాలపాటు భూ ప్రకంపనలు వచ్చినట్లు వార్తలందాయి.

1979 నాటికి గోదావరి బ్యారేజి నిర్మాణం పూర్తి

రాజమండ్రి, డిసెంబరు 30

గోదావరి బ్యారేజి నిర్మాణం 1979 జూన్ నాటికి పూర్తి అవుతుందని ప్రాజెక్టు సూపరింటెండెంటు శ్రీ డి. వి. రాజు మండపేటలో విన్న తెలియచేశారు. ప్రస్తుతం బ్యాంకు అందజేయవున్న రు 44 కోట్ల సహాయంతో యిది పూర్తవుతుందని చెప్పారు.

అయన్‌కీలనల్ కాన్ఫరెన్సులోమాట్లాడుతూ సహాయానికి సంబంధించిన ఒప్పందాన్ని ప్రపంచ బ్యాంకులూ పూర్తిచేసుకొనే నిమిత్తం వాషింగ్టన్ వెళ్ళిన ఇండియన్లు జనవరి 3 న రానున్నారని చెప్పారు.

ఫిబ్రవరి చివరకు ఎన్నికల జాబితాలు

రాష్ట్ర ఎన్నికలకమిషనర్‌కు ఆదేశం

హైదరాబాద్, డిసెంబరు 30

1975 చివరి నాటికి ఎన్నికల జాబితాలను పూర్తిచేయవలసిందిగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఆదేశించినట్లు తెలుస్తున్నది. కొలికి నిర్ణయించిన ప్రకారం జాబితాలకి ఎన్నికల జాబితాలను పూర్తిచేయవలసి వుంది. ఈ మేరకు అత్యవసర అదేశాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ వంపారని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

పాక్ భూకంపంలో 4 వేల మంది మృతి

రావల్పిండి, డిసెంబరు 30

ఉత్తర పాకిస్తాన్ పర్వతశ్రేణులలో సంభవించిన తీవ్రభూకంపంలో నాలుగువేల మంది వరకు మరణించి వుండవచ్చునని పాక్ రేడియో తెలిపింది

మొన్న చీకటిదే సమయంలో సంభవించిన యీ భూకంపంవల్ల రెండు గ్రామాలు పూర్తిగా శిథిలమయ్యాయి

పటాన్ అనే గ్రామం, దానికి దక్షిణంలో వున్న జలాల్ గ్రామాలలో ఒక్క భవనంగాని, ఇప్పుడిగాని కనిపించటంలేదు నేలంధు లోయగుండా దైనా కెళ్ళే కంకరరోడు ఆరేయ రహదారికి ఒకవైపున యీ రెండు గ్రామాలు వున్నాయి.

దాదాపు 4 వేలమంది జనాభా వుండే పటాన్‌లో 300 మంది తనిపోయినట్లు అధికారవర్గాలు తెలిపాయి శిథిలాలు తొలగించే కార్యక్రమం పూర్తయినతర్వాత మృతులసంఖ్య చాల ఎక్కువగా వుంటుందని అనధికారవర్గాలు తెలిపాయి.

జలాల్ గ్రామంలో నివసించే 3 వేల మంది గురించి అధికార ప్రకటనలో ఎటువంటి సమాచారం లేదు. అయితే అనేక మంది భూకంపంలో తనిపోయి వుండవచ్చునని అనధికార వర్గాలు అంటున్నాయి.

రావల్పిండికి ఉత్తరంగా 320 కి.మీ దూరంలో భూకంపం జరిగిన ప్రాంతంలోని అనేక గ్రామాలలో మృత్యు ప్రాణనష్టం, ఆస్తినష్టం వివరీతంగా వుండవచ్చునని భావిస్తున్నారు.

పటాన్ గ్రామంనుండి బయటపడిన కొంతమంది తమ గ్రామంలో 300 - 400 మంది తనిపోయి వుండవచ్చునని తెలిపారు.

చాలమంది గ్రామస్తులు ఎటు అయిపోతున్నదో తెలుసుకునే లోపలే యిళ్ళు కూలిపోయాయని. వారు బయటకు వచ్చే అవకాశం కూడ లేకపోయిందని అధికార ప్రతినిధి అన్నారు.

1935 లో జరిగిన భూకంపంవల్ల క్వెట్టా నగరంలో 60 వేల మంది ప్రాణాలుకోల్పోయారు. ఆ తర్వాత జరిగిన పెద్ద భూకంపమిదే మొన్నటివరకు యీ వార్తలు అందుబాటులో

నికరాగ్వాలో బందీ కాల్చివేత

ప్రభుత్వంతో గెరిల్లాల చర్చలు కొనసాగింపు

మానాగ్వా (నికరాగ్వా), డిసెంబరు 30

నికరాగ్వా మంత్రులను, ఉన్నతాధికారులను బందీలుగా పట్టుకున్న తీవ్రవాద గెరిల్లాలు నిన్న ఒకబందీని కాల్చివేశామని ప్రకటించారు. అయితే బందుగుడు మహిళలను వారు విడుదల చేశారు.

మిగతా బందీలను విడుదల చేయుటకు ప్రభుత్వంలో గెరిల్లాల చర్చలు కొనసాగుతున్నాయి. గెరిల్లాలు కాల్చివేసిన వ్యక్తి నెషనల్ బ్యాంక్ మాజీ అధ్యక్షుడని, అతను పారిపోతుండగా కాల్చటం జరిగిందని గెరిల్లాలు తెలిపారు.

బందీల విడుదలపై మధ్యవర్తిగా అర్చిబిషప్ మిగ్యుల్ ఒబాండో గెరిల్లాలతో చర్చలు కొనసాగిస్తున్నారు గెరిల్లాలలో బందుగుడు యువకులు, ముగ్గురు యువతులున్నారు. నికరాగ్వాలోని రాజకీయ ఖైదీలందరిని విడుదలచేయాలని, భవనంచుట్టూ వున్న సైన్యాలను ఉపసంహరించాలని 40 లక్షల డాలర్లు, ఒక విమానం యివ్వాలని గెరిల్లాలు డిమాండ్ చేస్తున్నారు

రాజకీయ ఖైదీలను విడుదల చేసేందుకు, దేశంనుండి బయటకు పంపించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఇతర డిమాండ్లపై యింకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు

యు.ఎస్.టి.సి. రాష్ట్ర శాఖకు వాణిజ్యంలో తగిన స్థానం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి

హైదరాబాద్ డిసెంబరు 30

వ్యాపారాన్ని అభివృద్ధిచేసేందుకు రాష్ట్ర శాఖకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వవలసిందిగా ప్రభుత్వ వాణిజ్య సంస్థను రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

ఇటీవల ప్రభుత్వ వాణిజ్య సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ యస్. పార్థసారథి ఎగుమతుల విభాగం మేనేజర్ శ్రీ ఎ. కె. రాయ్ కేంద్ర ప్రభుత్వ అధికారులతో జరిపిన చర్చల్లో కొన్ని నిర్దిష్ట రంగాలకు చెందిన వ్యాపారాన్ని రాష్ట్ర వాణిజ్య సంస్థలో అప్పగించాలని సూచించారు.

ఇందువలన ప్రభుత్వ వాణిజ్య సంస్థపై కొంత భారం తగ్గుతుందని, అధిక భారత స్థాయిలో కొన్ని సరుకులు కేంద్రీకరించడానికి వీలుఏర్పడుతుందని వారు తెలిపారు

ఆంధ్రప్రదేశ్‌లో పత్తి, పొగాకు, అముదం, వేరుశెనగ, డయిలాలు లాంటి వ్యవసాయ సరకులు ప్రధానంగా ఉత్పత్తి అవుతుండటం, వాటి వ్యాపారాన్ని నిర్వహించడం వలన చిన్న ఎగుమతిదారులు ప్రయోజనం పొందడం మాత్రమేగాక, ఏకాంతంలో వాటిని తెలియచేయడం సాధ్యమౌతుందని శ్రీ పార్థసారథి నేడిక్కడ తెలిపారు.

ఈ సంవత్సరం పత్తి, అముదం ఉత్పత్తి గణనీయంగా జరిగిన, వ్యవసాయ దారులకు సరైన ధర లభించకపోవడంవల్ల అయిన విచారం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ చేతివృత్తి ఇంజనీరింగ్ పరికరాలు, లోళ్ళు లోళ్ళ వస్త్రములు, రెడీమేడ్ దుస్తులు, ఆటవస్తువులు ఉత్పత్తుల్లో ప్రముఖస్థానం వహించినందున విదేశీ హార్డ్‌కరెన్సీల్లో వీటి వ్యాపారానికి ప్రభుత్వ వాణిజ్య సంస్థకు బ్రోత్సాహం ఇవ్వాల్సి వుందని అన్నారు.

రాష్ట్రంనుండి ఎగుమతులకు విలువైన వస్తువులను విదేశీయులు తెలుసుకొనేందుకు వీలుగా ఢిల్లీలో వున్న ఆంధ్రప్రదేశ్ చేతి వస్త్రములు, చేనేత వస్త్రాల ఎంపోరియంలో ఒక ప్రత్యేక విభాగాన్ని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేయవలసిందిగా తెలిపారు

అలాగే దేశంలో ప్రధాన నగరాల్లో ఇలాంటి విభాగాలు నెలకొల్పే విషయంకూడా పరిశీలనలో వుందని తెల్పారు.

నాగపూర్‌లో ప్రత్తి పరిశోధనా సంస్థ

బొంబాయి, డిసెంబరు 30

ప్రత్తికి సంబంధించి పరిశోధన, శిక్షణ సౌకర్యాలను పటిష్టం చేసేందుకు నాగపూర్‌లో ప్రత్తి జాతీయ సంస్థను ఏర్పాటు చేశారు.

బొంబాయిలోని ప్రత్తి సాంకేతిక పరిశోధన లాబొరేటరి స్వర్ణోత్సవాలను వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ప్రారంభిస్తూ నాగపూర్‌లో కొత్త సంస్థ వచ్చే సంవత్సరం నుండి ప్రారంభమవుతుందని అన్నారు.

ఉద్రిక్తతలను పెంచే నూతన సైనిక స్థావరాల నిర్మాణం

ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబరు 30

భారత్ పొరుగున, అలాగే యితర కొత్త ప్రాంతాలలో సైనిక స్థావరాల నిర్మాణానికి పెద్దమొత్తంలో వనరులను ఖర్చు చేయటంవల్ల ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ తీవ్రఆందోళనను వ్యక్తం చేశారు.

ఉద్రిక్తతలు తగ్గేబదులు పెరగడానికిఇది దోహదం చేయగలదని "ఇండస్ట్రియలిస్ట్ అసోసియేషన్" 56వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతిగాంధీ అన్నారు ప్రపంచంవున్న ఉద్రిక్తతలు, సాంకేతిక శక్తితో పోటీ ధోరణిలో సయోధ్యను కాపాడవచ్చునని భావించటం చాల ప్రమాదకరమనీ హెచ్చరించారు.

ఈ వార్షిక సమావేశంలో 43 దేశాల నుండి 400 మంది ప్రతినిధులు, 150 మంది భారతీయప్రతినిధులు పాల్గొంటున్నారు.

దారిద్ర్యంతో జీవిస్తున్న ప్రపంచంలో మూడువంతుల మానవాళి అభ్యున్నతి పోటీని వినియోగిస్తే మంచిదని శ్రీమతి గాంధీ అన్నారు.

ప్రపంచ వనరులను సమంగా పంపిణీ చేసుకోవాలని, శక్తివంతమైన, సంపన్న వంతమైన దేశాలు కొన్ని సంస్థానాలలో తమ పెట్టుబడుల భద్రతకే పరిమితమవుతున్నాయనీ, అందుకే అంతర్జాతీయ న్యాయశాస్త్ర తోడ్పాటును కొరుతున్నాయనీ అన్నారు. ఆ విధంగా తోడ్పాటును యివ్వటం తప్పు కాదా ? అని ప్రధాని ప్రశ్నించారు

పేద దేశాలలో పిల్లవాళ్ళని కల్పించటమే పంపన్న దేశాల కార్యక్రమ అన్నారు. విదేశ పెట్టుబడులకు సంబంధించి తీసుకునే దేశాలకు సేవచేయాలనే మూలసిద్ధాంతాన్ని అలవరుచుకోవాలని, వాణిజ్యపరమైన రంగంతో చూడకూడదని కోరారు

అంతర్జాతీయ శాంతి, భద్రతలకు అనుగుణంగా జాతీయ ప్రయోజనాలను నిర్వచించటం యీరోజు వున్న సమస్య అని చెప్పారు.

పైవిధ లక్ష్యాలు అలరుపున్న దేశాలు యితర దేశాలకు సంబంధించి న్యాయసూత్రాలను రూపొందించే అధికారాన్ని తీసుకుంటున్నాయని అన్నారు.

"ఇటీవల కొద్ది సంవత్సరాల పరిణామాలను పరిశీలిస్తే ప్రత్యన్నాయద్వంద స్థానే సమోద్య, శాంతియుత సహజీవనాన్ని పూర్తిగా ఆమోదించటం జరిగిందనే దిగా కాంగ్రెసు నుండి నేటవరకే సర్వోదయ వాస్తవం కొంత తృప్తినిస్తుంది" అని అన్నారు.

న్యాయశాస్త్రం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారాలని, గతంలో సరైనదని భావించినది యిప్పుడు అమోదయోగ్యం కాకపోవచ్చునని అన్నారు. శాంతికోరుకు ఏకక్షత తొలగించుకు ఉద్యమాలు నిర్వహించే సంస్థలకు అంతర్జాతీయ న్యాయ సూత్రాలు తోడ్పాటును యివ్వాలని ప్రధాని కోరారు.

సర్వోదయ నాయకులు శ్రీ శంకర్‌రావు దేవ్ మృతి

పూనా, డిసెంబరు 30

సర్వోదయ నాయకులు, కాంగ్రెసుపార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్‌రావుదేవ్ యీ రోజు ఉదయం హృద్రోగంతో మరణించారు

ఆయన వయస్సు 80 సంవత్సరాలు నిన్న తమ ఆశ్రమంలో పక్షవాతానికి గురవటంతో శ్రీ దేవ్‌ను స్థానిక ఆసుపత్రిలో చేర్చారు.

శ్రీదేవ్ మరిపోయినవార్త తెలిసినవెంటనే సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ యస్. యం జోషి, మహారాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ యస్ డి. గోడిలవచ్చి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

శ్రీ దేవ్ ప్రముఖ స్వాతంత్ర్యయోధులు మహాత్మా గాంధి సహచరులు. బ్రహ్మచారిగా గత దశాబ్ది కాలంగా ఆయన శాశ్వత ఆశ్రమంలో వుంటున్నారు.

మహారాష్ట్రలో కాంగ్రెసుపార్టీ చీలిన సందర్భంలో ఆయన ప్రముఖపాత్ర వహించారు

1934 జనవరి 4వ తేదీన పూనా జిల్లాలోని చోర్ వద్ద శ్రీ శంకర్‌రావు దత్తాత్రేయ దేవ్ జన్మించారు హైడల్ విద్యుత్కేంద్రం నిర్మాణానికిగాను తాతాలు బ్రిటిష్ ప్రభుత్వం స్థలం కేటాయించడంపై జరిగిన రైతుల ఆందోళనకు ఆయన నాయకత్వం వహించారు.

1950 లో కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికలపురుషోత్తమదాసు టాండన్‌కు వ్యతిరేకంగా పోటీచేసి ఓడిపోయారు. ఆ తర్వాత తెమ్మన్ పూర్తిగా ఆమోదించటం జరిగిందనే దిగా కాంగ్రెసు నుండి నేటవరకే సర్వోదయ ఉద్యమంలో చేరారు.

ప్యాతంత్ర్య పోరాటకాలంలో అనేకసార్లు జైలు శిక్షలు అనుభవించారు. క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా అరెస్టుఅయి జవహర్‌లాల్ నెహ్రూ తదితరులతోపాటు అహ్మద్‌నగర్ కోట జైలులో నిర్బంధింపబడ్డారు.

చావన్‌తో సోర్స్ చర్చలు :

భారత-పోర్చుగల్ ఒప్పందంపై

న్యూఢిల్లీ, డిసెంబరు 30

పూర్వపు పోర్చుగీస్ వలసలైన గోవా, దమ్యూ, డామన్, దాద్రా, నగర్ హవేలీలపై భారతసార్వభౌమాధికారాన్ని గుర్తించే ఒప్పందానికి తుది రూపమిచ్చేందుకు పోర్చుగీస్ విదేశాంగమంత్రి మారియోసోర్స్ నేడిక్కడి భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి చావన్

విశాలాంధ్ర

1974 డిసెంబరు 31 మంగళవారం

భూసంస్కరణల చట్టం అమలుకై ప్రజాతంత్రశక్తులన్నీ ఏకంగావాలి

27 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం నేడు మన దేశంలో ఏడు కోటులో 40 కోట్ల మంది ప్రజలు కూటికి, గుడ్డకు నోచుకోని దుర్భర దారిద్ర్యావస్థలో వున్నారంటే అందుకు ప్రధాన కారణం-నూటి జాలియోధ్యను ప్రధాన లక్ష్యాలలో ఒకటైన భూసంస్కరణల సమస్య నేటికీ పరిష్కారం కాకపోవడమే

1931 కరాచీ తీర్మానం మొదలు కాంగ్రెస్ చీలిక తదుపరి 1969 బొంబాయి తీర్మానం వరకు బొంబాయి కాంగ్రెస్ నుండి నేటివరకు జరిగిన ప్రతి మహాసభలోనూ, భూసంస్కరణలు అమలు జరపాలని, అమలు పరుస్తామని దేశ ప్రజలకు కాంగ్రెస్ వాగ్దానం చేస్తూనే ఉంది

ఏ హామీనో ప్రజలిచ్చిన అధికారాన్ని కాంగ్రెస్ స్వీకరించిందో ఆ హామీని యింతవరకు అమలు జరుపకుండా ప్రభుత్వాలను అడ్డుపడింది ఎవరు?

వారికి ప్రజలు అడ్డుపడలేదు. వ్యవసాయ కార్మికులు, సామాన్య రైతాంగం ఎవరూ అడ్డుపడలేదు. నూటికి 70 మంది గ్రామీణ ప్రజలు అడ్డుపడలేదు మరి అడ్డుపడింది ఎవరు? కాంగ్రెసు వెలుపల లోపల ఉన్న భూ సంస్కరణల వ్యతిరేకులు, భూస్వామ్య వర్గాలు-వారి ఏజెంట్లు మాత్రమే.

జమీందారీ విధానాన్ని రద్దు చేయకుండా చివరివరకు జమీందారీ వర్గాలు వారి తరపున ఉన్న శక్తులు ఏ విధంగా పోరాడారో అదేవిధంగా భూగరిష్టపరిమితి చట్టాలు రాకుండా-వచ్చినా అవి అరకొర చట్టాలుగా వచ్చేటట్లు-అవైనా అమలు జరుగకుండా బుట్టదాఖలుచేసేటట్లు ఈ 27 సంవత్సరాలుగా వారు అడ్డుపడుతూనే ఉన్నారు. ఇక ముందుకూడా అడ్డుపడకుండా ఉండరు.

అందుచేత ఈ దేశాన్ని దారిద్ర్యం నుండి విముక్తి చేయాలని చిత్తశుద్ధితో కోరేవారు, సాంఘిక, ఆర్థిక అసమానతలను నిర్మూలించాలని కోరేవారు, భూ సంస్కరణలు అమలు జరిపి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అల్పసంఖ్యాకులైన భూస్వామ్య వర్గాల పెత్తనం నుండి తప్పించాలని కోరేవారు - ఒక్క మాటలో చెప్పాలంటే ఈ దేశంలో వ్యవసాయ విప్లవాన్ని కోరే వారందరూ నేడు భూసంస్కరణల సమస్యపై ఏకతాటిమీద నిలబడితే ఈ సంస్కరణలు సాధించబడతాయి.

1973 జనవరి 1 వ తేదీనుండి రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపబోతున్న 1973 ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (గరిష్ట పరిమితి) చట్టం సర్వసమగ్ర చట్టంగా రూపొందించబడిందని వ్యవసాయ విప్లవ నిజ లక్ష్యాలన్నింటిని సాధించగల్గే విధంగా తయారైందని మేము భావించడం లేదు. అందులో అనేక లోపాలున్నాయి అనేక లొసుగులున్నాయి. శాసనసభలోపల, వెలుపల కమ్యూనిస్టుపార్టీ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ లోపల వెలుపలగలఅభివృద్ధి కరవాదులు అందరూ ఈ చట్టాన్ని సాధ్యమైనంత ఎక్కువ అభివృద్ధికరంగా రూపొందించడానికి పోరాడారు. అందుకే హైదరాబాద్‌లో కమ్యూనిస్టుపార్టీ- కాంగ్రెస్‌ల సంయుక్తాధ్వర్యాన లక్షమంది గ్రామీణ ప్రజలు భూసంస్కరణల జైత్రయాత్రి జరిపారు. ప్రజాతంత్ర శక్తులు ఇంతగా సమీకృతం అయినందుననే ఈ చట్టాన్ని మరింత నీళ్ళు కార్చకుండా అడ్డం కొట్టడం జరిగింది.

కాని ఈ పరిమిత స్వభావంగల భూసంస్కరణలచట్టాన్ని ఇందుపై కాంగ్రెస్ వాదులతోసహా ఏర్పడుతున్న ప్రజాతంత్ర శక్తుల ఐక్యతను భగ్నం చేయడానికి ఎదురుదెబ్బ కొట్టడానికి రాష్ట్రంలోని భూస్వామ్య ధనాఢ్యవర్గాలన్నీ ఒక్కుమ్మడిగా విజృంభించిన విషయం, ప్రత్యేకాంధ్ర ఉద్యమ గాలి దుమారం వెనుక ఈ కుట్ర జరిగిన విషయం నేడు చరిత్ర నిరూపించిన సత్యం.

అందుచేతనే ఆ తదుపరి అధికారంలోకి వచ్చేవ మంత్రి వర్గానికైనా భూసంస్కరణల సమస్య వారి నిజాయితీకి గీటురాయిగా ఉండగలదని కమ్యూనిస్టుపార్టీ హెచ్చరించింది. ఈలోగా (1971 జనవరి 24 నాటి మొదలు) చట్టం రాబోతున్నదని, వచ్చిందని ఎన్నెన్ని రకాలుగా భూముల అన్యాక్రాంతాలు, బినామీ సంపకాలు జరిగి పోతున్నాయో, చట్టాన్ని నిరర్థకం చేయడానికి ఎన్నెన్ని లోపాయికారి పద్ధతులు అవలంబించ బడుతున్నాయో కమ్యూనిస్టుపార్టీ, తదితర ప్రజాసంఘాలు ఎప్పటికప్పుడు బహిర్గతం చేస్తూనే వచ్చాయి.

కనీసం ఈ చట్టమైనా సమర్థవంతంగా సక్రమంగాఅమలు జరగాలంటే అది కేవలం అధికారవర్గం చేతుల్లో పెడితే అమలు జరగదని అధికార బృందంలో అభివృద్ధికర ప్రజాతంత్ర భావాలుకల్గిన వారికంటే భూస్వామ్య వర్గాలనుండి వచ్చిన వారే ఎక్కువ ఉన్నారని, నిజమైన భూ సంస్కరణలపట్ల నమ్మకం ఉన్న పార్టీల ప్రజాసంఘాల ప్రతినిధులతో కేరళలో అచ్యుతమీనన్ ప్రభుత్వంనకై ట్రిబ్యునల్స్‌ను తాలూకా స్థాయి వరకు అనధికార కమిటీలను ఏర్పాటు చేయాలని కమ్యూనిస్టుపార్టీ తదితరప్రజాసంఘాలన్ని ఎన్నోసార్లు కోరాయి, ఆందోళన సాగించాయి. కాని రాష్ట్ర మంత్రివర్గం అందుకు సంసిద్ధం కాలేదు.

ఈ చట్టం అమలు జరగాలంటే ప్రజలను ప్రజాతంత్ర శక్తులను కదిలించవలసిన ఆవశ్యకతెను రాష్ట్ర కాంగ్రెస్‌గాని, రాష్ట్ర మంత్రివర్గంగాని గుర్తించిందా? అని మేము ప్రశ్నిస్తున్నాం. ఈ చట్టాన్ని బలపరుస్తూ ప్రచారం జరుపవలసిందనే అధిన సంఘాలకు రాష్ట్ర కాంగ్రెస్ ఏమైనా ఆదేశాలు పంపిందా?

భూసంస్కరణలను, ధాన్యం లెవీని వ్యతిరేకించే శ్రీ తిమ్మారెడ్డి వంటి కరుడుగట్టిన భూస్వామ్యవర్గాల ప్రతినిధులు ఇతర అభివృద్ధి నిరోధకులు భూసంస్కరణల చట్టం అమలు జరుగకుండా కోర్టుల లోపల వెలుపల ప్రతిఘటించడానికి, తూట్లు పొడవడానికి భూస్వామ్య వర్గాలను సమీకరించుతుంటే కాంగ్రెసు ముఖ్యతగవులు రేపడానికి సన్నద్ధం అవుతూంటే జయప్రకాశ్ నారాయణ ఉద్యమాన్ని రాష్ట్రంలోకి దిగుమతి చేయడానికి మంతనాలు సాగిస్తూ ఉంటే చిత్తశుద్ధి కల్గిన కాంగ్రెసువాదులు స్వాతంత్ర్య సమర యోధులు సమీక్షించకుండా కూచుంటే ప్రజలు క్షమించరు.

ఈ చట్టం లోపభూయిష్టమనదవి భూపసార్థాలు పెట్టడంతో సంతృప్తిచెందే పక్షాలని కూడా రాష్ట్రంలోని ప్రజాసమితి హెచ్చరించదు

అందుచే భూ సంస్కరణలు [illegible] అమలు జరుగాలంటే ప్రజాతంత్ర శక్తులన్నీ నేడు సమీక్షించుకోవాలని ఇది చేసే భారతీయ జాతీయాభిమానం కలవారందరి చారిత్రక కర్తవ్యమని భావిస్తున్నాం.

ఫిబ్రవరి నెలాఖరు వరకు గడువు

సరిహద్దుపరిమితికి మించివున్న భూములవివరాల ప్రకటనకై

హైదరాబాదు, డిసెంబరు 30

భూ పరిమితి చట్టానికి మించివున్న భూముల వివరాలను ప్రకటించేందుకు నిర్ణయించిన గడువు 1973 సంవత్సరం ఫిబ్రవరి నెలాఖరువరకు పెంచుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు రాష్ట్ర వాసులకు ఒక అధికార ప్రకటనలో తెలియచేసింది.

1973 భూసంస్కరణల గరిష్ట పరిమితి చట్టం 1973 జనవరి 1 వ తేదీనుండి అమలులోకి వస్తుంది.

పై చట్టంలోని 8 వ నిబంధన మేరకు ప్రతివ్యక్తికోసారా, ప్రతివ్యక్తి, కుటుంబం కర్తకర్త, కంపెనీ, కొందరు వ్యక్తులలో కూడిన సొసైటీ లేక అసోసియేషన్ ఇన్ కార్పొరేట్ చెయ్యబడిన లేకపోయినా యీ చట్టంక్రింద వస్తారు. 1971 జనవరి 24 వ తేదీ తర్వాత ఏదైనా క్రయము నిర్వాబుచేసి, ఇదివేసినా, 1973 వ సంవత్సరం జనవరి 1 వ తేదీనాటికి అమ్మకానికి పని ఎకరాలు మాగాణి, 25 ఎకరాలు మెట్టను మించివుంటే ప్రకటించబడిన తేదీనుండి 30 రోజులలోగా గాని ప్రభుత్వం ప్రకటించిన పెంచినగడువులోగాని ట్రిబ్యునల్ ఎదుట, ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టంలో ప్రకటించినిర్ణీత పారంలో ప్రకటన చెయ్యాలి, అబద్ధపు పారాలు మూడు రాసిలు ప్రభుత్వానికి అందచెయ్యాలి.

ఆ భూకమతాల యజమానికి సంబంధించిన భూములు ఒక తాలూకాకు మించి ఎక్కువ తాలూకాలలో వుంటే, ఆ ప్రకటనను సంబంధించిన మూడు రాసిలు కార్యవాడికి తోడు ప్రతి తాలూకాలోపున్న భూములవివరాలను తెలియచేస్తూ తాలూకాకు ఒక్కొక్క రాసి అదనంగా ఆయవలసి వుంటుంది. రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ డివిజన్‌లోను, భూసంస్కరణల నిమిత్తం ప్రభుత్వం ఆదనంగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లను నియమించింది. భూసంస్కరణల చట్టంక్రింద రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లుగా వ్యవహరించేందుకు వారికి అధికారాలు యివ్వబడ్డాయి చట్టంప్రకారం వారే ట్రిబ్యునల్స్‌గా వ్యవహరిస్తారు.

భూస్వాములు తమకు చెందిన భూముల వివరాలను వ్యక్తిగతంగా కాని, అధికారం యివ్వబడిన తమ ఏజెంటు ద్వారాగాని, తమ భూములున్న ప్రాంతంలోని భూసంస్కరణల అడిషనల్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు కార్యాలయంలో వ్యయంగా అందచేసి, రికార్డు చేయించి, రశీదు పొందాలి. లేదా పై ఆఫీసరు రిజిష్టర్డు పోస్టులో పంపాలి. నిర్ణీత దరఖాస్తుఫారాలు తెలుగులో కాని, ఇంగ్లీషులోకాని 50 పైసలు చెల్లించి అన్ని తాలూకా ఆఫీసులు, భూసంస్కరణల అడిషనల్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు కార్యాలయాలలో జనవరి 1వ తేదీ నుండి తీసుకోవచ్చును.

సంఘటితంగాలేని గ్రామీణ కార్మికులు

బారువా వివరణ

బొంబాయి డిసెంబరు 29

గ్రామీణ కార్మికులను సంఘటితం చేయాలని, తద్వారా దేశాభివృద్ధి కార్యక్రమాల్లో వారు పాల్గొనే అవకాశం కలుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. కె బారువా నేడిక్కడ తెలిపారు.

ఐ ఎన్. టి యు. సి. 20 వ మహాసభలో ఆయన ప్రసంగిస్తూ గ్రామీణ కార్మికులు, సంఘటితంగాని కార్మికులు దేశ ఆర్థిక అభివృద్ధి ఫలితాలను పొందలేక పోయారని, ఆర్థిక సంక్షేమ కార్యక్రమంలో భాగంగా వారిని కలుపుకు రావాలని ఆయన కోరారు.

ప్రజాతంత్ర పోషణింకొరకు కాంగ్రెసు కట్టుబడి వుందని ఈ లక్ష్యసాధనలో జరిగే అభివృద్ధిని అరికట్టుటకు స్వార్థపర వర్గాలు చేసే ప్రయత్నాలను కార్మికవర్గం ఉగ్రతగా కనిపెట్టి వుండాలని ఆయన హెచ్చరించారు.

ప్రధానమంత్రితో బాల్ ఠాకరే చర్చలు

బొంబాయి, డిసెంబరు 30

[illegible] రాజకీయాలు [illegible] రాజకవర్గంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో 20 నిముషాలపాటు చర్చలు జరిపారు

ఐ ఎన్. టి యు. సి. సభలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి వ్యాఖ్యల వ్యక్తిగత ఉద్యోగుల విషయంలో దేవసేన ట్రైబ్యునల్ ప్రధానికి వివరించేందుకు యీ చర్చలు జరిగాయని శ్రీ ఠాకరే పత్రికాధిపతి వర్గాలకు తెలిపాయి

ఐ. యు. టి యు సి సమావేశంలో శ్రీమతి గాంధీ దేవసేన పేరును ప్రస్తావించలేదు కాని బొంబాయి, మహారాష్ట్ర ప్రజలను రెచ్చగొడుతుందని చెప్పినట్లు, రాష్ట్రం వేలమంది వస్త్రగిర్ణీల, నగర్లో మరాఠీ మాట్లాడేవారు ఉద్యోగాలు చేస్తున్నారన్న విషయాన్ని నొక్కి చెప్పారని అన్నారు

తన్నుటి సందర్భంగా శ్రీ ఠాకరే రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారని తెలుస్తున్నది. ప్రధానమంత్రి ఆయన చెప్పిన విషయాలను ఓపికగా విని, జాతీయ సమైక్యత ప్రధానమని కొనియాడినట్లు తెలుస్తున్నది.

బీహార్‌లో శ్రీ జయప్రకాశ్ నారాయణ నాయకత్వాన జరుగుతున్న పుర్వజూల్ని బలపరుస్తూన్న శివసేన, ప్రధాని సర్వజన సందర్భంగా నగరంలో వామపక్ష పార్టీలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలో పాల్గొనలేదు

భూభౌతికశాస్త్రంపై సదస్సు ముగింపు

హైదరాబాదు, డిసెంబరు 30

భూభౌతిక శాస్త్రంపై 'జాతీయభూభౌతిక పరిశోధన సంస్థ నిర్వహించగల రెండురోజుల సదస్సు నిన్నటితో ముగిసింది.

1975 వ సంవత్సరం అగస్టుమాసంలో ప్రాగ్సులో జరుగ భౌతిక శాస్త్రంపై జరిగే సమావేశానికి పంపేందుకు ఆనేక విషయాలతో కూడిన జాతీయ నివేదికను యీ సదస్సు రుదిరూపమిచ్చింది.

సదస్సు ముగింపు సమావేశానికి అన్ని రేడియోస్ డైరెక్టరు జనరల్ శ్రీ పి. కోటేశ్వరం అధ్యక్షత వహించారు.

సదస్సు నిర్వహించడంలో సహాయపడిన వారికి, జాతీయ నివేదికలను పంపించిన వారికి సంస్థ డైరెక్టరు శ్రీ హరి నారాయణ్ కృతజ్ఞతలు తెలియ జేశారు

సదస్సు నిర్వాహక సంఘం తరపున శ్రీ యస్. బాలకృష్ణ వందన సమర్పణ గావించారు.

హుగ్లీ నదిలో లాంచి మునిగి 14 మంది మృతి

కలకత్తా, డిసెంబరు 29

బండర్‌నగర్ సమీపాన హుగ్లీ నదిలో ఒక మోటారు లాంచి మునిగిపోవడంచేత 6 గురు పిల్లలతో సహా 14 మంది మృతి చెందారు.

కావలిలో పాలిటెక్నిక్ సంతాప సభ

కావలి, డిసెంబరు 29

[illegible] 22 వ [illegible] నాటి [illegible] కావలి [illegible] అధ్యక్షతన [illegible] జరిగింది

తొలుత ప్రముఖ స్వాతంత్ర్యయోధులు శ్రీ వెంకటరావారి ప్రసంగిస్తూ [illegible] వ్యక్తిగత పరిచయం వున్నవారి, ఆయన ప్రజల కమ్యూనిస్టు ఉద్యమానికి మరలేని కృషిచేశారని అన్నారు.

విజయవాడలో జరగబోయే కమ్యూనిస్టు పార్టీ జాతీయమహాసభ 10 వ మహాసభ జయప్రదం కావాలని కోరుతూ వారు వారికి సంతాపాలు విరాళం అందచేశారు.

తరువాత తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆర్. సుందరరావు మాట్లాడారు.

ఆ తర్వాత ఇంజినీరింగ్. డి. ఆర్. మిత్రదుంబిలి అధ్యక్షులు డాక్టర్ పి. వెంకట్రామయ్య ప్రసంగించారు

కేసు కొట్టివేత

కావలి, డిసెంబరు 29

కోవూరుతాలూకా పద్మనాభుని పల్లాలు, పోకపల్లి గ్రామాలకు చెందిన, యాకలరి సుబ్బయ్య; యాకలరి వెంకయ్య తరకాల పెద వెంకయ్య;చిలకాల వెంకటరమణయ్య; తిరుకాల సుబ్రహ్మణ్యం; జీపు కారుముడి అనువారలను, చిరంగుంటగ్రామానికి చెందిన ఓలిని దశరథరామిరెడ్డిగారి వేద్యగాంధ్రి ఏడి తూముల వద్దను, పద్మనాభుని పల్లం రైసుమిలలో బియ్యం దొంగతనంకొనినట్లు 28.8.74 రాత్రి 9 గంటలకు రెండిద్దరు ఇండిమీద వచ్చుచుండగా దారిలో ఎంగిలి అడ్డగించి, ఇండిని తోలు విమ్మకాయత వెంకటేశ్వర్లను, ఇండిమీదగల సుందరమణయ్యను కొట్టి గాయపరచి, బియ్యం బస్తాలను దొంగిలించుకొని పోయినారని, ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షన్ 395 క్రింద అభియోగం పోలీసువారు పై ముద్దాయిలమీద కావలి అసిస్టెంటు సెషన్స్‌కోర్టులో దాఖలాయిటి కేసు సెట్టేశారు.

కావలి అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ జి నరసింహారావు, సదరు కేసు విచారించి ఈ నెల 23 వ ముద్దాయిలు నిర్దోషులని తీర్పు యిచ్చారు. ముద్దాయిల పక్షంగా, కావలి న్యాయవాది శ్రీ పి. వి. నరసింహారావుగారు, ప్రాసిక్యూషన్ పక్షంగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు వి. రామకృష్ణ రాజు వాదించారు.

మహిళామండలి సమావేశం

మార్కాపురం, డిసెంబరు 30

ఈనెల 19 వ తేదీన మార్కాపురం సరస్వతి మహిళామండలి శ్రీమతి పూలబాయి రమ్మ అధ్యక్షతన సమావేశమైంది. దాదాపు 110మంది ప్రతినిధులు హాజరయ్యారుజిల్లా డైరెక్టర్ శ్రీమతి పి వరలక్ష్మి ఒంగోలును చెందిన కుమారి సరోజినిదేవిహాజరయ్యారు.

పేద మహిళలకు మేకలు యివ్వడానికి సమావేశంలో నిర్ణయించారు.

ఇంధుకలోచివరిపేజీలు

డైరీలోచివరిపేజీలు

జటిలమవుతున్న ఆసీనఅవసరాలనుస్వీకరించాలంటే 1974 సంవత్సర డైరీలు చివరిపేజీలు నిలిచిపోతున్నాయి. డైరీలు వ్రాసే అలవాటున్న కొద్దిమందికి 1975 డైరీ కొనాలా, వద్దా అన్న సందిగ్ధావస్థలో వుంటే, అలవాటు లేని "అలగా" జనానికి సంవత్సరం మార్చుకన్నా సాగుతున్న కొత్తబియ్యం ధర వేధిస్తున్నది.

